




## సమ్మోహనాస్త్రం.. సకల జనుల సమ్మె



తెలంగాణ ఉద్యమంలో 42 రోజులపాటు జరిగిన సకల జనుల సమ్మె పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో శిఖరాయమానం. సమ్మె ప్రారంభానికి ముందు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'బస్సు చక్రం తిరగొద్దు... బడి గంట మోగొద్దు. బొగ్గు బాయిలకు దిగొద్దు' అని ఇచ్చిన పిలుపు ప్రజలకు పాశుపతాస్త్రమైంది. అన్నట్టే 2011 సెప్టెంబర్ 13వ తేదీన మొదలైన సకల జనుల సమ్మె అక్టోబర్ 24 వరకు కొనసాగింది. సర్కార్ నిర్బంధాలను ధిక్కరించి ప్రజలు ఎక్కడికక్కడ సమ్మెలో దిగారు. ఉద్యోగులు దసరా పండుగను కూడా త్యాగంచేసి, జీతాలు రాకున్నా ఇబ్బందులు పడి, మడమ తిప్పని పోరాటంచేశారు. 42 రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి విధ్వంసాలు, హింసకు తావులేకుండా సకల జనుల సమ్మె కొనసాగింది. ప్రజల ఉద్యమస్ఫూర్తికి దేశం గర్వించింది. ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి, విద్యుత్, కార్మికులు పాల్గొన్న 42 రోజుల సమ్మె కాలాన్ని కేసీఆర్ నాయకత్వంలో కొలువుదీరిన తెలంగాణ ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో తెలంగాణలోని ఆయా వృత్తికారులు ఎక్కడికక్కడ జాక్‌లుగా ఏర్పడి ఉద్యమించారు. చివరికి భిక్షాటనతో జీవనం సాగించేవారు, చిత్తుకాగితాలను అమ్ముకొని జీవితాన్ని నెట్టుకొచ్చేవారు సైతం జాక్‌గా ఉద్యమంలో మమేకం కావడం కొత్త చరిత్ర.

2009లో ఎన్నికల పొత్తుపెట్టుకొన్నారు. ఆ పార్టీ తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకునేలా అనివార్యతను కేసీఆర్ సృష్టించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారానే తెలంగాణ సాధ్యమని తెలిసిన కాంగ్రెస్ పార్టీ దేశంలోని రాజకీయ పార్టీలన్నీ ఒప్పుకొంటే తెలంగాణ ఇస్తామని మెలికపెడితే... 'ఆర్‌ఎస్‌ఎస్ టు ఆర్‌ఎస్‌యూ' దాకా అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులను ఒప్పించేందుకు పడరానిపాట్లు పడ్డారు.

### ఆమ'రణ' సంతకం

2009, నవంబర్ 29... తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో ఓ మేలిమలుపు. తెలంగాణ స్వరాష్ట్ర చరిత్రను ముందు, తర్వాతగా విభజించిన కాలరేఖ. ఢిల్లీ మెడలు వంచిన కేసీఆర్ ఆమ'రణ' దీక్షాస్త్రం. మహాత్ముడి బాటలో మహోన్నత సత్యాగ్రహం. చావు నోట్లో తలబెట్టిన సాహసం. 'తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ చచ్చుడో.. కేసీఆర్ శవయాత్రో, తెలంగాణ జైత్రయాత్రో' అని ప్రాణాలను పణమొడ్డిన త్యాగధనుడి ఆమరణ సంతకం. కులం లేదు, మతం లేదు. ప్రతి మనిషిదీ అదే వాదం. అగ్నిపర్వతం బద్దలైనట్టు, భూకంపం పుట్టినట్టు, కడలి ఉప్పొంగినట్టు నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులు తెలంగాణ తాండవమాడింది. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష యావత్ తెలంగాణ ప్రజలను ఏకం చేసింది. విద్యార్థి లోకాన్ని ఉద్యమదారుల్లో ఉరికించింది. పల్లెపల్లెనూ స్వాభిమాన కేంద్రంగా మలిచింది. ప్రతి ఇంటిమీదా తెలంగాణ జెండా ఎగిరింది. పల్లెపల్లె వీరతిలకం దిద్దుకున్నది. ప్రజాగ్రహం బోనమెత్తింది. ఊరూరూ బతుకమ్మలాడింది. ఫలితంగా తెలంగాణ ప్రక్రియ మొదలైందని కేంద్రం డిసెంబర్ 9న ప్రకటించింది. తెలంగాణ జాతకచక్రం మారింది.



### ఎర్రటి ఎండలో... తీవ్ర జ్వరంతో...

రాష్ట్ర సాధనే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీని స్థాపించిన తొలినాళ్ల నుంచి స్వరాష్ట్ర సాధన దాకా కేసీఆర్ తెలంగాణ అంతటా పక్షిలా తిరిగారు. ఎర్రటి ఎండ ఉన్నా.. ఎంతటి జ్వరం ఉన్నా ముందు నిర్దేశించిన కార్యక్ర